ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ
అన్ని నియోజకవర్గాల్లో విజ్ఞాన్ పత్రికకు విలేఖరులు కావలెను
ఫోన్ నెం. 99517 75293

VIGNAN PATRIKA

APTEL/2024/89102

# విజ్ఞాన్ పత్రిక

తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)

సంపుటి : 02 సంచిక : 82 ఎడిటర్ : కలికి ఉదయ్ కుమార్ రెడ్డి శుక్రవారం 24 ఏప్రిల్ 2026 పేజీలు : 04 వెల : 02





# పెట్టుబడుల పండగ

## అనకాపల్లిని అదృష్టం వరించింది

- ఉత్తరాంధ్రకు వెల్లువలా వస్తున్నాయి: సీఎం
- గ్రీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులు రాష్ట్రాభివృద్ధికి దోహదం: చంద్రబాబు
- అనకాపల్లి జిల్లాలో 5,400 కోట్లతో పవర్ ప్రాజెక్టులకు భూమి పూజ
- 5.9 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించాం
- అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధే ధ్యేయం
- అధికారంలోకి వస్తే పెట్టుబడిదారులను తరిమేస్తామనేవారు రాష్ట్రానికి వద్దు: బాబు
- మరో రంగారెడ్డి జిల్లాగా మారుస్తా : సీఎం చంద్రబాబు
- రాంబిల్లిలో రూ.5,400 కోట్ల క్లీన్ ఎనర్జీ ప్లాంట్‌కు శంకుస్థాపన
- రాంబిల్లిలో సోలార్ ఇన్‌ఘాట్ వేఫర్ ఉత్పత్తితో విదేశాలపై ఆధారపడే పరిస్థితి పోతుందన్న సీఎం చంద్రబాబు
- 2,100 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు
- విదేశాలపై ఆధారపడాల్సిన పనిలేదు
- గ్రీన్ ఎనర్జీలో ఏపీ దూకుడు

వేగంగా ఎదుగుతున్న గ్రీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు కంపెనీలు ఏపీని ఎంచుకోవడం రాష్ట్రాభివృద్ధికి దోహదపడుతుంది. అభివృద్ధి సూచికల్లో విద్యుత్ వినియోగం కీలకం. సీఐఐ భాగస్వామ్య సదస్సులో 'రెన్యూ ఎనర్జీ' వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. అనంతపురం, కర్నూలు జిల్లాల్లో కూడా రూ.10,370 కోట్లతో విండో సోలార్ ప్రాజెక్టు పనులు ప్రారంభం కానున్నాయి.

- సీఎం చంద్రబాబు

# ఝూల్ మురీ ఘాటు టీఎంసీకి తగిలింది

**మే 4న స్వీట్లు పంచుతాం: మోదీ**

**బంగాల్‌లో బీజేపీ విజయం సాధిస్తుందని ప్రధాని మోదీ ధీమా**

**టీఎంసీ చొరబాటుదారులకు ఆశ్రయం కల్పిస్తూ, మహా జంగిల్ రాజ్‌ను ప్రోత్సహిస్తోందని ఆరోపణలు**

"మీరు శాయశక్తులా కృషి చేసి బంగాల్‌లో దీజ్రీ–చీణూ విజయ పతాకాన్ని ఎగురవేయాలి. మే 4న బంగాల్‌లో దీజ్రీ విజయ సంబరాలు జరుగుతాయి. స్వీట్లతో పాటు ఝూల్‌మురిని కూడా పంపిణీ చేస్తారు. ఈ ఝూల్‌మురి కొందరికి భారీ షాక్ కూడా ఇచ్చింది. నేను ఝూల్‌మురి తిన్నాను, కానీ ఆ 'ఝూల్' (ఘాటు) ౹వీజకి తగిలింది. పదిహేనేళ్ల క్రితం ప్రజలు కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా నిలిచారు. ఈ రోజు వారంతా ౹వీజ 'జంగిల్ రాజ్'కు వ్యతిరేకంగా నిలబడుతున్నారు. అణచివేతకు పాల్పడేవారు, అవినీతిపరులు తప్పక జవాబుదారీగా ఉంటారు. 'సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్' (అందరితో కలిసి, అందరి వికాసం) మా మంత్రం. కానీ ౹వీజ మాత్రం 'ఘుస్‌పైథియోం కా సాత్, ఘుస్‌పైథియోం కా వికాస్' (చొరబాటుదారులతో కలిసి, చొరబాటుదారుల వికాసం) అనే సిద్ధాంతాన్ని నమ్ముతుంది. వారు చొరబాటుదారులకు ఆశ్రయం కల్పిస్తారు. మే 4 తర్వాత బంగాల్‌లో సుపరిపాలన అమలులోకి వస్తుంది." -నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి






# 300మీటర్ల లోతైన లోయలో పడిన వాహనం

8 మంది మృతి

చంబా–కోటి రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

వాహనంలో 10 మంది ఉన్నట్లు సమాచారం

దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం పుష్కర్ సింగ్ దామీ

"ప్రమాదం జరిగిన వాహనంలో మొత్తం 10 మంది ప్రయాణికులు ఉన్నారు. హరిద్వార్ నుంచి తిరిగి వస్తుండగా మధ్యాహ్నం సుమారు 3:00 గంటల సమయంలో ఆ బృందం అగ్రాఖల్ సమీపంలో భోజనం కోసం ఆగారు. ఆ తర్వాత చంబా-కోటి రహదారిపై ఉన్న నైల్ గ్రామం వద్ద ఆ వాహనం ప్రమాదానికి గురైంది. ఈ దుర్ఘటనలో ఎనిమిది మంది మరణించగా, ఇద్దరు గాయపడ్డారు. బాధితులందరూ ఘన్సాలిలోని నైల్‌చామికి చెందినవారే. గాయపడిన ఇద్దరినీ జిల్లా ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం క్షతగాత్రులకు చికిత్స అందిస్తున్నారు. మరణించినవారికి సంబంధించిన పోస్ట్‌మార్టం ప్రక్రియలు ప్రస్తుతం జరుగుతున్నాయి."

-అల్కేష్ నౌడియాల్, సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్



# శబరిమల ఆలయంలో మహిళలకు ప్రవేశం నిషేధం



రోజువారీ విచారణ కొనసాగిస్తున్న సుప్రీం కోర్టు

వాట్సాప్ యూనివర్సిటీ సమాచారం తీసుకోమని వ్యాఖ్య

వాట్సాప్ యూనివర్సిటీపై సుప్రీం సెటైర్లు

మత విశ్వాసాలా? ప్రాథమిక హక్కులా?

కేసును విచారిస్తున్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని 9 మంది సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం

# వైష్ణోదేవీ ఆలయంలో నకిలీ వెండి కలకలం

**భక్తులు సమర్పించే కానుకల్లో హానికర లోహాలున్నట్లు వెల్లడి**

**భక్తులు సమర్పించే కానుకల్లో హానికర లోపాలు ఉన్నట్లు వెల్లడి**

**నకిలీ వెండే కాకుండా మనుషుల ప్రాణాలు తీసే కాడ్మియం లభ్యమైనట్ల స్పష్టం**

**డబ్బు కంటే ఆరోగ్యానికి హాని కల్గడంపైనే నిపుణుల ఆందోళన**



దేశంలోని అత్యంత పవిత్ర పుణ్యక్షేత్రాల్లో ఒకటైన జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీ మాతా వైష్ణోదేవీ ఆలయానికి సంబంధించి ఒక దిగ్భ్రాంతికరమైన వాస్తవం వెలుగులోకి వచ్చింది. భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో అమ్మవారికి సమర్పించే వెండి కానుకల వెనుక భారీ మోసం దాగి ఉందని తేలింది. ముఖ్యంగా భక్తులు సమర్పిస్తున్న వెండి కానుకల్లో.. నకిలీ వెండి మాత్రమే లేదని, భక్తుల,

# రికార్డు స్థాయిలో పోలింగ్

పోలింగ్ సరళిని చూస్తే అధికార తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ), ప్రతిపక్ష బీజేపీకి మధ్య హోరాహోరీ పోరు జరిగినట్లు తెలుస్తోంది. బెంగాల్ మొదటి విడత ఎన్నికల్లో 1478 మంది అభ్యర్థులు పోటీ చేశారు. బెంగాల్ ఎన్నికల్లో మరోవైపు హింస చెలరేగింది. ముర్షిదాబాద్‌లో టీఎంసీ కార్యకర్తలు ఏయూజేపీ పార్టీ చీఫ్ హుమాయున్ కబీర్‌పై దాడులు చేశారు. సిలిగురిలో టీఎంసీ, బీజేపీ కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. కుమార్‌గంజ్‌లో బీజేపీ అభ్యర్థి సువేందు సర్కార్‌పై టీఎంసీ గుండాలు దాడికి పాల్పడ్డారు. మరోవైపు, ఈ ఓటింగ్ చూస్తే ఎస్ఐఆర్ ప్రక్రియ, ఓట్ల తొలగింపుపై ప్రజల కోపాన్ని సూచిస్తోందని ఇది టీఎంసీకి అనుకూలమే అని సీఎం మమతా బెనర్జీ కామెంట్ చేసింది. మరోవైపు, మే 4 టీఎంసీకి గుడ్ బై అంటూ బీజేపీ చెబుతోంది. మరోవైపు, తమిళనాడులో ఒకే విడతలో మొత్తం 234 స్థానాలకు ఓటింగ్ జరిగింది. సాయంత్రం 5 గంటల వరకు ఆ రాష్ట్రంలో 82.24 శాతం ఓటింగ్ నమోదైంది. గంటగంటకు పోలింగ్ పెరుగుతుండటంతో అధికార వ్యతిరేక ఓటింగ్ నమోదవుతున్నట్లు రాజకీయ నిపుణులు చెబుతున్నారు. తమిళనాడులో అధికార డీఎంకే, ప్రతిపక్ష అన్నాడీఎంకేతో పాటు విజయ్ టీవీకే పార్టీల మధ్య త్రిముఖ పోరు నెలకొంది. ఎండల్ని లెక్క చేయకుండా తమిళ ప్రజలు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

మరోవైపు, తమిళనాడులో ఒకే విడతలో మొత్తం 234 స్థానాలకు ఓటింగ్ జరిగింది. సాయంత్రం 5 గంటల వరకు ఆ రాష్ట్రంలో 82.24 శాతం ఓటింగ్ నమోదైంది. గంటగంటకు పోలింగ్ పెరుగుతుండటంతో అధికార వ్యతిరేక ఓటింగ్ నమోదవుతున్నట్లు రాజకీయ నిపుణులు చెబుతున్నారు. తమిళనాడులో అధికార డీఎంకే, ప్రతిపక్ష అన్నాడీఎంకేతో పాటు విజయ్ టీవీకే పార్టీల మధ్య త్రిముఖ పోరు నెలకొంది. ఎండల్ని లెక్క చేయకుండా తమిళ ప్రజలు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

తమిళనాడు ఓటర్లు చరిత్రలో సరికొత్త రికార్డు సృష్టించారు.. తమిళనాడులో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం ఐదు గంటల వరకు 82.24 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగియగా.. క్యూలైన్లలో నిల్చున్న వారికి మాత్రమే ఓటు వేయడానికి అనుమతి ఉంటుందని ఈసీ స్పష్టం చేసింది. రాష్ట్ర చరిత్రలోనే ఇదే అత్యధిక పోలింగ్ శాతంగా నిలిచింది.తమిళనాడులో మొత్తం 4,71,60,321 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గతంలో రాష్ట్ర చరిత్రలో అత్యధిక పోలింగ్ 2011 ఎన్నికల్లో 78 శాతంగా నమోదైంది. 2021 ఎన్నికల్లో 73.63 శాతం పోలింగ్ మాత్రమే నమోదైంది. అయితే, ఈసారి ఆ రికార్డులన్నింటినీ అధిగమిస్తూ ఓటర్లు భారీగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ పోటీ చేస్తున్న కొలత్తూరు నియోజకవర్గంలో 83.58 శాతం పోలింగ్ నమోదైంది. మాజీ సీఎం పళనిస్వామి పోటీ చేస్తున్న ఎడప్పాడి నియోజకవర్గంలో 89.09 శాతం పోలింగ్ నమోదవడం విశేషం. నటుడు విజయ్ పోటీ చేస్తున్న పెరంబూర్‌లో 86.72 శాతం పోలింగ్ నమోదైంది. తిరుచిరాపల్లి ఈస్ట్‌లో 79.32 శాతం పోలింగ్ నమోదైంది. ఇక, కొంగునాడు ప్రాంత జిల్లాల్లో కూడా రికార్డు స్థాయిలో ఓటింగ్ జరిగింది. కోయంబత్తూరు, తిరుప్పూర్, ఈరోడ్, సేలం, నమక్కల్, కరూర్, నీలగిరి, ధర్మపురి, కృష్ణగిరి జిల్లాల్లో 80 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. ఈసారి తమిళనాడు ఓటర్లు ప్రజాస్వామ్యంపై తమ నిబద్ధతను చాటారు. భారీ ఎత్తున పోలింగ్ జరగడంతో రాజకీయ పార్టీల్లో ఉత్కంఠ నెలకొంది. అధిక ఓటింగ్ శాతం ఫలితాలపై ఎలా ప్రభావం చూపుతుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# పెట్టుబడుల పండగ

రాష్ట్రాన్ని పెట్టుబడుల కేంద్రంగా మార్చే దిశగా కూటమి ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఉత్తరాంధ్రకు పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయని, ప్రతిరోజూ పెట్టుబడుల పండగేనని అన్నారు. గురువారం రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ రూ.5400 కోట్లతో ఏర్పాటు చేయనున్న సోలార్ ఇన్‌గాట్-వేఫర్ యూనిట్, హైబ్రిడ్ క్యాప్టివ్ రెన్యువబుల్ ప్రాజెక్టు పనులకు ఆయన భూమి పూజ చేశారు. అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం జడ్.చింతువ పంచాయతీ గజిరెడ్డిపాలెం(ఏపీఐఐసీ ఫేజ్-2 సెజ్) గ్రామంలో నెలకొల్పనున్నారు. సంస్థ ఏర్పాటు చేసిన బ్లూప్రింట్, ప్లాంటు నమూనాను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. ఈ ప్రాజెక్టు రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందన్నారు. రూ.4200 కోట్లతో 6.5 గిగావాట్ల సోలార్ ఇన్‌గాట్-వేఫర్ యూనిట్, రూ.1200 కోట్లతో 125 మెగావాట్ల హైబ్రిడ్ క్యాప్టివ్ రెన్యువబుల్ పవర్ ప్రాజెక్టుల ఏర్పాటుతో రాంబిల్లి ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతుందని, ఈ ప్రాంతం యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. రాష్ట్రంలో భారీ పెట్టుబడులను ఆకర్షించే జిల్లాల్లో అనకాపల్లి భవిష్యత్తులో దేశంలోనే అగ్రగామిగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల జిల్లాలో ఆర్సెల్లార్ మిట్టల్, నిప్పన్ ఇండియా స్టీల్‌ప్లాంటుకు శంకుస్థాపన చేసినట్టు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత వెనుకబడిన జిల్లాగా ఉన్న రంగారెడ్డి 25 ఏళ్ల తర్వాత దేశంలోనే అత్యంత ధనికమైన జిల్లాగా మారిందని, అదే తరహాలో అనకాపల్లి జిల్లా కూడా అభివృద్ధి చెందనుందని అన్నారు.

**గ్రీన్ ఎనర్జీలో భారీ పెట్టుబడులు**

"2019-24లో నిర్వహణ లోపంతో అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేసి విద్యుత్ వ్యవస్థను నాశనం చేశారు. దీనివల్ల ప్రజలపై వేల కోట్ల రూపాయల భారం పడింది. గత ప్రభుత్వం పెంచిన కరెంటు ట్రూఅ?పను ట్రూడౌన్ చార్జీలుగా యూనిట్‌పై 13 పైసలు తగ్గించాం. ఆ మొత్తం రూ.4498 కోట్ల మేర ఉంటుంది. రాష్ట్రంలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే రూ.5.95 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించాం. 90 గిగావాట్ల మేర ప్రాజెక్టులు ఇప్పటికే ప్రతిపాదనల దశలో ఉన్నాయి. ఎన్‌టీపీసీ గ్రీన్ ఎనర్జీ నుంచి రూ.1.85 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయి. రాష్ట్రంలో గ్రీన్ ఈవీ వాహనాల ప్రోత్సాహానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఆర్‌టీసీ ద్వారా 1,050 ఎలక్ట్రిక్ బస్సులు నడిపేందుకు ప్రణాళిక సిద్ధం చేశాం. రాష్ట్రవ్యాప్తంగా ఐదు వేల ఈవీ చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నాం' అని చంద్రబాబు అన్నారు. ఈ తేడాను ప్రజలు గమనించాలి (బాక్స్‌లో) "వివేకా హత్య తరహాలోనే కడపలో దస్తగిరి హత్య జరిగింది. డబ్బు, ఆస్తుల కోసం సొంత మనుషులనే హతమార్చే సంస్కృతి ప్రమాదకరం. ఇలాంటి అరాచక శక్తులపై ప్రభుత్వం నిరంతరం నిఘా కొనసాగిస్తుంది. కాకినాడలో ఒక ఎమ్మెల్సీ దళిత డ్రైవర్‌ను అతి ఘోరంగా చంపి, శవాన్ని డోర్ డెలివరీ చేశారు. ఇప్పుడు సాక్షులను బెదిరిస్తున్నారు. అటువంటి రాజకీయాలు చేసే నాయకులతో సమాజానికి ముప్పు తప్పదు. ఫ్లెక్సీలకు జంతుబలులు ఇచ్చి అభద్రతా భావాన్ని సృష్టించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం." అంటూ వైసీపీ నేతల తీరును ఎండగట్టారు.

**అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి :** ''ఉత్తరాంధ్రకు పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయి. ఇకముందు ఉద్యోగాల కోసం స్థానిక యువత బయటకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. ఈ నెల 28న 15 బిలియన్ డాలర్లతో గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణానికి విశాఖపట్నంలో శంకుస్థాపన చేయనున్నాం. జూలై నెలలో భోగాపురం విమానాశ్రయం ప్రారంభం అవుతుంది. విశాఖపట్నం-రాజమహేంద్రవరం మధ్య కార్గో కోసం నాలుగు లైన్లతో స్పీడ్ రైల్ కారిడార్ ఏర్పాటు అవుతుంది. .హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే ప్రభుత్వ ధ్యేయం." అని అన్నారు.

**గత ప్రభుత్వ తప్పులను సరిచేస్తూ..!**

"గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిచేస్తూ రాష్ట్రాన్ని 22 నెలల్లో అభివృద్ధి బాట పట్టించాం. గత పాలకులు అధిక వడ్డీలకు అప్పులు తెచ్చారు. వాటిని రీషెడ్యూల్ చేస్తున్నాం. 2019-24లో పీపీఏలు రద్దు చేసి నిర్వాహణ లోపంతో అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేసి వ్యవస్థను ధ్వంసం చేశారు. పీపీఏల రద్దు కారణంగా విద్యుత్ వాడుకోకుండానే రూ.9 వేల కోట్ల ప్రజా ధనాన్ని కట్టాల్సి వచ్చింది. ప్రజలపై రూ.32 వేల కోట్ల భారాన్ని గత పాలకులు మోపారు."అని విమర్శించారు.ఈ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రి కొల్లు రవీంద్ర, రెన్యూ ఎనర్జీ సీఎండీ సుమంత్ సిన్హా తదితరులు పాల్గొన్నారు.

**పెట్టుబడిదారులకు భరోసా**

"రాష్ట్రంలో పెట్టుబడిదారులకు కూటమి ప్రభుత్వం పూర్తి భరోసా ఇస్తుంది. భూములు ఇచ్చిన వారికి అండగా నిలుస్తుంది. కాలుష్య రహిత వాతావరణం, సర్క్యులర్ ఎకానమీ దిశగా చర్యలు తీసుకుంటాం. పెట్టుబడులు, పరిశ్రమలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. గత 22 నెలల్లో 802 ఎంఓయూలు కుదుర్చుకుని పెట్టుబడులపై నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తున్నాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా అనుమతులు ఇస్తూ స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్‌తో సుపరిపాలన అందిస్తున్నాం. 2019-24 మధ్య పెట్టుబడిదారులు రాష్ట్రానికి రావాలంటే భయపడేవారు. ఆ పరిస్థితి నుంచి ఎన్డీయే బ్రాండ్‌తో పెట్టుబడుదారుల్లో విశ్వాసాన్ని తిరిగి తీసుకురాగలిగాం. భవిష్యత్తులో రాష్ట్రంలో 40 లక్షల ఇళ్లకు సోలార్ రూఫ్‌ట్ప?పలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం." అని చంద్రబాబు చెప్పారు.

# 300మీటర్ల లోతైన లోయలో పడిన వాహనం

ఉత్తరాఖండ్‌లోని తెహ్రీ గర్వాల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది చంబా-కోటీ రహదారిపై ప్రయాణిస్తున్న ఓ వాహనం నియంత్రణ కోల్పోయి సుమారు 300 మీటర్ల లోతైన లోయలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో 8 మంది మృతిచెందగా పలువురు గాయపడ్డారు. ప్రమాద సమయంలో వాహనంలో 10 మంది ఉన్నట్లు తెలుస్తోంది. వాహనంలోని వారు హరిద్వార్‌లో ఒక అంత్యక్రియల కార్యక్రమాన్ని ముగించుకుని తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. క్షతగాత్రులను స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనాస్థలిలో ాణ=ఖీ బృందం సహాయకచర్యలు చేపట్టింది. ఈ దుర్ఘటనపై స్పందించిన సీఎం పుష్కర్ సింగ్ దామీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా యంత్రాంగాన్ని సీఎం ఆదేశించారు. "ప్రమాద సమాచారం అందిన వెంటనే ఒక వైద్య బృందాన్ని పంపాము. ఆ తర్వాత గాయపడిన ఇద్దరు వ్యక్తులు '108' అంబులెన్స్ సేవ ద్వారా ఆసుపత్రికి చేరుకున్నారు. వారికి వెంటనే చికిత్సను అందించాం. క్షతగాత్రులకు వైద్య సేవలు అందించేందుకు నిపుణులను అందుబాటులో ఉన్నారు. ప్రస్తుతం క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. ఎక్స్-రేలు, అవసరమైన రోగనిర్ధారణ పరీక్షలు నిర్వహించి వారికి సమగ్ర చికిత్స అందిస్తున్నాం" అని జిల్లా ఆసుపత్రి ముఖ్య వైద్య పర్యవేక్షకుడు డాక్టర్ అమిత్ రాయ్ అన్నారు.

**సీఎం పుష్కర్ సింగ్ దామీ దిగ్భ్రాంతి**

మరోవైపు చంబా వద్ద జరిగిన దుర్ఘటనపై సీఎం పుష్కర్ సింగ్ దామీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా యంత్రాంగాన్ని సీఎం ఆదేశించారు. "చంబా ప్రాంతంలో నైల్-కోటి కాలనీ రహదారిపై జరిగిన వాహన ప్రమాదం అత్యంత బాధాకరం. ఈ ప్రమాదంలో మరణించిన వారి ఆత్మలకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నాను. గాయపడిన వారికి సరైన వైద్య చికిత్స అందించాలని చూడాలని అధికారులను ఆదేశించాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను." అని సీఎం పుష్కర్? సింగ్ దామీ అన్నారు.

**లోయలో పడ్డ బస్సు- 15మంది మృతి- పలువురికి గాయాలు**

అంతకుముందు సోమవారం జమ్ముకశ్మీర్?లో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. ఉధమ్? జిల్లాలో ఉదయం ప్రయాణికుల బస్సు లోయలోపడి 15 మంది మృతి చెందగా, అనేక మంది గాయపడ్డారు. అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం, రామ్‌నగర్ గ్రామం నుంచి ఉధమ్‌పూర్‌కు వెళ్తుండగా బస్సు ప్రమాదం జరిగింది. ఉదయం 10 గంటల సమయంలో కాగోర్ట్ గ్రామం సమీపంలో ఉన్న ఒక ప్రమాదకరమైన మలుపు వద్ద కొండపై నుంచి బస్సు లోయలో పడిపోయింది. వెంటనే సమాచారం అందుకున్న రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగ్రాతులను ఆస్పత్రికి తరలించగా, వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, సీఎం ఒమర్ అబ్దుల్లా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# ఝాల్ ముదీ ఘాటు టీఎంసీకి తగిలింది

బంగాల్‌లో రెండో దశ ఎన్నికల వేళ అధికార తృణమూల్ కాంగ్రెస్ (ఎవీజ)పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తాను ఇటీవల ఝాల్ మురీ తిన్నానని అయితే ఆ ఘాటు మాత్రం టీఎంసీకి తగిలిందని వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేశారు. టీఎంసీ చొరబాటుదారులకు ఆశ్రయం కల్పిస్తూ, మహా జంగిల్ రాజ్?ను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. బంగాల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నదియా జిల్లా కృష్ణానగర్‌లో జరిగిన బహిరంగసభలో పాల్గొన్న ప్రధాని, టీఎంసీపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బంగాల్?లో బీజేపీ విజయం సాధిస్తుందని, మే 4న స్వీట్లు పంచుతామని అన్నారు.

**ఈసారి అనేక జిల్లాల్లో టీఎంసీ ఖాతా కూడా తెరవదు: మోదీ జోస్యం**

బంగాల్‌లో ఈసారి బీజేపీ సర్కార్ అధికారం చేపట్టడం ఖాయమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తంచేశారు. ఈసారి అనేక జిల్లాల్లో టీఎంసీ ఖాతా కూడా తెరవబోదని జోస్యం చెప్పారు. చొరబాటుదారులకు మద్దతిస్తున్న ఎవీజ ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. బీజేపీ అధికారం చేపట్టాక జ.ూా.ూా.కింద పౌరసత్వం మంజూరు చేసే ప్రక్రియను వేగవంతం చేస్తుందన్నారు. శరణార్థులందరికీ భారత పౌరుల మాదిరిగా పౌరసత్వ పత్రాలు మంజూరు చేస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. మతువా, నమశూద్ర వర్గాలకు రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. "మతువా, నమశూద్ర, శరణార్థి కుటుంబాలు ఎవీజకి భయపడాల్సిన అవసరం లేదని హామీ ఇవ్వడానికి నేను వచ్చాను. ఎవరూ మీకు హాని కలిగించలేరు. ఆశ్రయం కోరుతూ భారతదేశానికి వచ్చిన వారందరికీ మోదీ అండగా నిలుస్తారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే జూూా కింద పౌరసత్వం మంజూరు చేసే ప్రక్రియ వేగవంతం చేస్తాం. ప్రతి భారతీయ పౌరుడికి లభించే ప్రతి హక్కు, ప్రయోజనం మీకు కూడా లభిస్తుంది. ఇదే మోదీ ఇస్తున్న హామీ. మోదీ ఒక జిల్లా ఒక ఉత్పత్తి పేరుతో లోకల్‌ను వోకల్‌గా, వోకల్‌ను గ్లోబల్‌గా మార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అదే టీఎంసీ ప్రభుత్వం మొత్తం బంగాల్‌లో ఈ 15ఏళ్లలో ఒకే పనిచేసింది. ఒక జిల్లా, ఒక సిండికేట్. ఈ సిండికేట్‌ను వ్యాపారులు ఏర్పాటుచేస్తారు. ఈ సిండికేట్ ద్వారా బంగాల్‌ను లూటీ చేస్తారు." అని ప్రధాని మోదీ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల మొదటి దశలో భారీగా ఓటు వేసినందుకు బంగాల్ ప్రజలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. ఇప్పటివరకు నమోదైన ఓట్ల గణాంకాలు మార్పు కోసం లభించిన అఖండమైన తీర్పునకు సూచిక అని పేర్కొన్నారు. ప్రజలు భారీ సంఖ్యలో ఓటు వేయడానికి వచ్చినప్పుడల్లా బీజేపీ నిర్ణయాత్మక విజయాలు సాధించిందని ఆయన చెప్పారు. శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించినందుకు ఎన్నికల సంఘాన్ని కూడా ప్రశంసించారు. "ఈరోజు బంగాల్‌లో మొదటి దశ పోలింగ్ జరుగుతోంది. తమిళనాడులో కూడా పోలింగ్ కొనసాగుతోంది. ఓటర్లందరికీ నా శుభాకాంక్షలు. ఈసారి ప్రతి ఒక్కరూ కొత్త ఓటింగ్ రికార్డులు సృష్టించాలని నేను కోరుతున్నాను. గత 50 ఏళ్లలో హింసను తక్కువ స్థాయికి పరిమితం చేసిన మొదటి ఎన్నిక ఇదేనని నేను చెప్పాలనుకుంటున్నాను. లేకపోతే, ప్రతి వారం ఎవరో ఒకరిని ఉరితీసేవారు, అది ఆత్మహత్య అని చెప్పుకునేవారు. ఒకరకమైన గూండాల పాలన ఉండేది. మరోసారి ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టినందుకు ఎన్నికల సంఘానికి నేను హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నాను." అని ప్రధాని మోదీ అన్నారు.

# శబరిమల ఆలయంలో మహిళలకు ప్రవేశం నిషేధం

కేరళంలోని శబరిమల శ్రీ అయ్యప్ప ఆలయంలోకి మహిళల ప్రవేశం అంశంపై సుప్రీంకోర్టు 9 మంది న్యాయమూర్తులు విస్తృత రాజ్యాంగ ధర్మాసనం రోజువారీ విచారణ కొనసాగిస్తోంది. గురువారం నాటి విచారణ సందర్భంగా ధర్మాసనంలోని జస్టిస్ బీవీ నాగరత్న కీలక వ్యాఖ్యలు చేశారు. జ్ఞానంతో కూడిన వివరణను ఎక్కడ నుంచైనా స్వీకరించాలని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 25, 26ల మధ్య సమతౌల్యత ఉండాలని సీనియర్ లాయర్ నీరజ్ కిషన్ కౌల్ వాదించారు. దీనిపై జస్టిస్ బీవీ నాగరత్న స్పందిస్తూ.. "కానీ.. వాట్సాప్ యూనివర్సిటీ నుంచి మాత్రం కాదు" అంటూ సెటైర్లు వేశారు. "ఆ అభిప్రాయాలను మేము గౌరవిస్తాం కానీ.. వాటిని వ్యక్తిగతమైనవిగా పరిగణిస్తాం.. ఇలాంటివి న్యాయపరమైన నిర్ణయాలపై ఎటువంటి ప్రభావం చూపవు" అని స్పష్టం చేశారు. ప్రస్తుత కాలంలో తప్పుడు సమాచారం వ్యాప్తిపై సామాజిక మాధ్యమాల్లో సమాచారాన్ని న్యాయస్థానాలు పరిగణనలోకి తీసుకోరాదనే అర్థంలో జస్టిస్ నాగరత్న వ్యాఖ్యానించారు. సామాజిక సంస్కరణల పేరుతో మతపరమైన హక్కులను కాలరాయలేరని నీరజ్ కిషన్ కౌల్ వాదించారు. 'రాజ్యాంగ నైతికత' అనేది అస్పష్టమైందని, మత విశ్వాసాలను దీనితో పోల్చలేమని దావూదీ బోహ్రా వర్గం లాయర్ అన్నారు. ఈ సందర్భంగా మతపరమైన హక్కులు ఎప్పుడూ నైతికత, ప్రజారోగ్యం, శాంతిభద్రతలకు లోబడే ఉంటాయని జస్టిస్ నాగరత్న గుర్తుచేశారు. శబరిమలలో మహిళల ప్రవేశం, మతపరమైన ఆచారాల్లో ప్రభుత్వ జోక్యంపై పలు పిటిషన్లు దాఖలు కాగా.. రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరుపుతోంది. మతపరమైన ఆచారాల్లో ప్రభుత్వ జోక్యం ఎంతవరకూ ఉండొచ్చనే అంశంపై ముందస్తుగా ఎలాంటి సార్వత్రిక నిబంధనలను విధించలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. మత స్వేచ్ఛ, సామాజిక సంస్కరణల మధ్య సమతౌల్యత ఆయా కేసుల వాస్తవ పరిస్థితులు, ఆచారాలపైనే ఆధారపడి ఉంటుందని అభిప్రాయపడింది. విచారణను కేవలం శబరిమలకే పరిమితం చేయకుండా.. మసీదుల్లోకి మహిళల ప్రవేశం, పార్శీల్లో మహిళల హక్కుల వంటి ఇతర మతపరమైన అంశాలను స్పృశిస్తోంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ప్రకారం పౌరుల మత స్వేచ్ఛను గౌరవిస్తూనే, అవసరమైన చోట సామాజిక సంస్కరణల కోసం ప్రభుత్వ జోక్యం ఏమేరకు ఉండాలనే అంశాన్ని సుప్రీంకోర్టు నిశితంగా పరిశీలిస్తోంది. కేరళలోని శబరిమల అయ్యప్ప స్వామి ఆలయంలోకి 10 నుంచి 50 ఏళ్ల మధ్య వయసున్న మహిళలను అనుమతించని విషయం తెలిసిందే. దీనిపై 2018 నవంబరులో సుప్రీంకోర్టు తీర్పు వెలువరిస్తూ.. ఇది మహిళల రాజ్యాంగ హక్కులను హరించడమేనని వ్యాఖ్యానించింది. తీర్పుపై అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో సమీక్షకు అనుమతించింది. దీనిపై దాఖలైన పలు పిటిషన్లను కలిపి సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ చేపట్టింది.

# వైష్ణోదేవీ ఆలయంలో నకిలీ వెండి కలకలం

కార్మికుల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు కలిగించే విషపూరిత లోహాలు ఉన్నాయని విచారణలో వెల్లడి అయింది.

**20 టన్నుల వెండి:** శ్రీ మాతా వైష్ణోదేవీ ష్రైన్ బోర్డ్ తమ వద్ద సేకరించిన సుమారు 20 టన్నుల వెండి కానుకలను కరిగించి, స్వచ్ఛమైన వెండిని వేరు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆ కానుకలను ప్రభుత్వ మింట్‌కు పంపగా.. అక్కడ జరిగిన పరీక్షల్లో షాకింగ్ విషయాలు బయటపడ్డాయి. భక్తులు సమర్పించిన ఆ వెండి వస్తువుల్లో కేవలం 5 నుంచి 6 శాతం మాత్రమే అసలు వెండి ఉందని.. మిగిలిన 94 శాతం కాడ్మియం, ఇనుము వంటి చౌకబారు లోహాలని తేలింది. ఉదాహరణకు 70 కిలోల కానుకలను కరిగిస్తే అందులో కేవలం 3 కిలోల స్వచ్ఛమైన వెండి మాత్రమే లభించిందంటే మోసం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. దీనివల్ల వందల కోట్ల విలువైన ఆస్తులు భావించిన కానుకలన్నీ లక్షలకు పరిమితం అయ్యాయి.

**డబ్బు కంటే ఆరోగ్యానికి హాని కల్గడంపైనే నిపుణుల ఆందోళన :** ఈ వ్యవహారంలో ఆర్థిక నష్టం కంటే ప్రాణాపాయమే పెద్ద సమస్యగా మారిందని నిపుణులు తెలిపారు. ఈ నకిలీ వెండి వస్తువుల్లో వాడిన కాడ్మియంఅత్యంత విషపూరితమైన లోహం అని చెప్పారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (దీ×ూ) నిబంధనల ప్రకారం రోజువారీ వస్తువుల్లో దీని వాడకంపై కఠినమైన ఆంక్షలు ఉన్నాయని గుర్తు చేశారు. కాడ్మియం కలిసిన లోహాలను కరిగించేటప్పుడు వెలువడే పొగ ఊపిరితిత్తులను తీవ్రంగా దెబ్బతీస్తుందన్నారు. ఇది మూత్ర పిండాల పని తీరుపై ప్రభావం చూపడమే కాకుండా.. దీర్ఘకాలంలో క్యాన్సర్ వచ్చే ముప్పును పెంచుతుందన్నారు. ఈ లోహాల ప్రభావం వల్ల మింట్ కార్మికులు తొలుత వీటిని ముట్టుకోవడానికి కూడా నిరాకరించారని.. ప్రత్యేక భద్రతా పరికరాలు వాడిన తర్వాతే పనులు ప్రారంభించారని చెప్పారు.

# విద్యార్థిని మృతితో విషాదం..!

**- కుటుంబానికి అండగా నిలిచిన గురువులు**



**విజ్ఞాన దినపత్రిక, మణికుమార్, కారంపూడి (ఏప్రిల్: 23)** కారంపూడి పట్టణంలో భవిత పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థిని బాధరబోయిన నాగలక్ష్మి అనారోగ్య కారణాలతో మృతి చెందడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. చిన్నారి మృతితో ఆమె కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ దుస్థితిని గమనించిన పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మానవత్వాన్ని చాటుకున్నారు. నాగలక్ష్మి కుటుంబానికి అండగా నిలుస్తూ రెండు నెలలకు సరిపడా బియ్యం, కూరగాయలు, నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సహాయం ఎంఈఓ -1 అనిల్ కుమార్, ఎంఈఓ-2 రవికుమార్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల(మెయిన్ ) ప్రధానోపాధ్యాయురాలు పుల్లమ్మ,, భవిత పాఠశాల ఉపాధ్యాయురాలు మాధవి, ఉపాధ్యాయుడు మల్లికార్జున, రాధాకృష్ణమూర్తి, మాన్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఆయా పాఠశాలల సిబ్బంది కలిసి నెల సరుకులను సమీకరించి అందించడం ప్రత్యేకంగా నిలిచింది. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, ఇలాంటి కష్టసమయంలో ఉపాధ్యాయులు ముందుకు వచ్చి సహాయం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. చిన్నారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబానికి ధైర్యం కలగాలని ఉపాధ్యాయు లు కోరుకున్నారు.

# ఘన పౌర సన్మానం



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టుబడిపాలెం ఆఫ్ చెన్నూరు నందు ప్రధానోపాధ్యాయులు శ్రీ బీవీ సుబ్బారావు గారు మరియు ఆంగ్ల ఉపాధ్యాయులు డి పెంచల ప్రసాద్ గారిని చీవీమీ పరీక్ష యందు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించడం జరిగింది తమ పిల్లలు చీవీమీ పరీక్ష యందు ఉత్తీర్ణత సాధించడం తమకు చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు గారు మాట్లాడుతూ జాతీయస్థాయిలో ఉపకార వేతనానికి మన పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు ఎంపీ కావడం హర్షనీయం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వేముల రమణయ్య గారు మరియు ఎస్ఎంసి వైస్ చైర్మన్ శ్రీమతి చల్లగుండ్ల వెంకటరమణమ్మ గారు, ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# చెరువు పోరంబోకు భూమిలో ఆక్రమణలు



**దగదర్తి విజ్ఞాన్ న్యూస్ ఏప్రిల్ 23** కావలి నియోజకవర్గం పరిధిలోని దగదర్తి మండలం సున్నపుబట్టి నేషనల్ హైవే సర్వీస్ రోడ్డు చెరువు పోరంబోకు భూమిలో గత దగదర్తి మాజీ జెడ్పీటీసీ భూమిని ఆక్రమించి రూమ్స్ లు కడుతున్నారని చెరువు ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు చెరువు పోరంబోకు భూమిలో కట్టడాలు కట్టవద్దు అని చెప్పినా సరే వినకుండా ఎవరు వస్తారో రండి నేను కట్టేది కట్టేదే ఎవరు వస్తారో రండి అని బెదిరిస్తున్నారని వాపోయారు ఈ విషయాలన్నీ రెవెన్యూ అధికారులకు సమాచారం అందించగా వారు వచ్చి చెప్పినా వినడం లేదని అన్నారు చెరువు ఆయకట్టు సుమారు 400 ఎకరాలని చెప్పారు చెరువు తూము దగ్గరకు పోయే అవకాశం కూడా లేదని తెలియజేశారు ఒక్కొక్కరుగా ఇలా చెరువు పోరంబోకు భూమిని ఆక్రమించి ఇలా కట్టడాలు కడితే రైతుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు అధికారులు వెంటనే పరిశీలించి చెరువు పోరంబోకు భూమిలో ఆక్రమణలు తొలగించాలని ఈ సందర్భంగా రైతులు అధికారులకు విన్నవించారు రెవెన్యూ అధికారులకు, ఇరిగేషన్ అధికారులకి సమాచారం అందిస్తే రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ అధికారులు చెప్పినా వినక పోవడం ఆశ్చర్యంగా ఉందని అన్నారు రైతుల ప్రయోజనాలను గతంలో న్యాయస్థానాల ఉత్తర్వుల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కె కె గుంట గ్రామ ఆయకట్టు రైతులు పాల్గొన్నారు

# అయ్యా పవన్ కళ్యాణ్ రోడ్లు పై స్పందించే మీరే సైదాపురం - దేగ పూడి ఈ రోడ్డు ను త్వరిత గతిన చేయించాలి మహా ప్రభో



**సైదాపురం,విజ్ఞాన్ దిన పత్రిక రిపోర్టర్,ఏప్రిల్ 23** నెల్లూరు జిల్లా లోని సైదాపురం – దేగపూడి రోడ్డు పన్నెండేళ్ళ గా గోతుల రోడ్డు ప్రయాణం ఐదేళ్ళ మైనింగ్ హెవీ లోడ్ లతో దారుణంగా గోతులు బావులు గా మారి రోడ్డు అభివృద్ధి జరగడం లేదని తుమ్మల తలుపూరు రోడ్డు వద్ద హనుమాన్ జంక్షన్ లో ప్రజలు రోడ్డు పై బైఠాయించి నిరసన తెలిపారు. కావాలి కావాలి మాకు డబుల్ రోడ్డు అంటూ త్వరలో చేయాలి అంటూ ప్రజలు నిరసన గళం ఎత్తారు. ఈ సందర్భంగా ఆ గ్రామస్తులు దుగ్గి శెట్టి సాయి శరణ్ మాట్లాడుతూ సైదాపురం – దేగపూడి వరకు బారీ గోతులు తో యిబ్బంది పడుతున్నామని రాష్ట్రం లో అన్ని ప్రాంతాల్లో రోడ్లు చక చక చేస్తూ ఉంటే ఎవ్వరో వచ్చి ఏదో చేస్తారని ఎదురు చూసి ఆశలు అడియాశలు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రం లో అనేక ప్రాంతాల్లో రోడ్లు దుస్థితి పై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు స్పందిస్తున్నారని నెల్లూరు జిల్లా లో ఈ తుమ్మల తలుపూరు ప్రాంతం లో ఓ ఉపాధ్యాయు రాలు రంజని తో కలిసి విద్య కోసం చిన్నతనం లో రాక పోకలు చేసిన విషయం గుర్తు చేసుకుని ఈ రోడ్డు ను బాగు చేయించడానికి స్పందించి రోడ్డు ను వేయించేలా న్యాయం చేయాలని ఈ వీడియో ను వీక్షించి స్పందించి రోడ్డు ను వేయించేలా డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ సి ఎం చంద్ర బాబు ను కోరుతున్నామన్నారు. పయ్యాల వేణు నాయుడు మాట్లాడుతూ దేగపూడి నుండి కలిచేడు వరకు బారీ గోతులు సైడ్ కూడా వాహనాలు దిగితే పడి పోయే పరిస్థితి ఉందని ఈ రోడ్డు పై ప్రయాణం అంటే ప్రాణాలు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పసుపులేటి మల్లిఖార్జున్ మాట్లాడుతూ కోట్లాది రూపాయల ఖనిజం ఆదాయం చూసుకుంటున్నారే తప్ప రోడ్డు మాట పాత కు వింత కొత్త కు రోత అనే విధంగా రెడ్డొచ్చి మళ్ళీ మొదలెట్టారనే సామెత గా మా రోడ్డు ను పట్టి పట్టనట్లు వదిలేస్తున్నారని మండి పడ్డారు. ఈ రోడ్డు పై ప్రయాణించి ప్రాణాలను పోగొట్టుకున్నా పాలకులు కనికరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సి ఎం చంద్రబాబు నాయుడు డిప్యూటి సి ఎం పవన్ కళ్యాణ్ లు స్పందించి మురిగిపోతున్న 47 కోట్లు సి ఎస్ ఆర్ నిధులు వెనక్కి వెళ్ళ కుండా ఈ డబుల్ రోడ్డు పనులను మొదలు పెట్టించాలని తుమ్మల తలుపూరు ప్రజలు ముక్త కంఠం తో డిమాండ్ చేశారు.

# నివాసాల మధ్య సెల్ టవర్ నిర్మించవద్దు.

**- అర్ధరాత్రి నుండి వార్డ్ ప్రజలు నిరసన.**

**-ఎట్టకేలకు అక్రమ సెల్ టవర్ నిర్మాణం తొలిగించిన మున్సిపల్ అధికారులు.**



**కావలి విజ్ఞాన్ న్యూస్** సెల్ టవర్ నిర్మాణాన్ని ఆపాలంటూ నెల్లూరు జిల్లా కావలి స్థానిక కలుగోలమ్మపేట వద్ద ఉన్న 33, 34వ వార్డు మహిళలు ప్రజలు నిరసనకు దిగారు. అదే వార్డ్ లో ఏజన్సీ వ్యాపారం చేస్తున్న గాదంశెట్టి విజయ్ అనే వ్యక్తి భవనంపై సెల్ టవర్ నిర్మిస్తున్నారని తెలుసు కున్న స్థానిక ప్రజలు నిర్మాణం ఆపాలంటూ విజయ్ నివాసానికి వెళ్లి ప్రశ్నించగా విజయ్ దురుసుగా మాట్లాడారు అని వాపోయారు. దీంతో అక్కడ ప్రజలు స్థానిక ఎమ్మెల్యేకి ,మున్సిపల్ అధికారుల దృష్టికి విషయాన్ని తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే టౌన్ ప్లాన్ అధికారి వివేక్ పోలీసుల సహకారంతో జెసిబి ద్వారా నిర్మాణాన్ని ఆపారు. అలాగే ప్రభుత్వ స్థలంలో నిర్మించిన భవనాన్ని కొంతమేరకు కూల్చివేశారు. వార్డ్ ప్రజలు తెలియజేసిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకి,కమిషనర్ కి మరియు అధికారులకు స్థానిక ప్రజలు ధన్యవాదాలు తెలియజేసిన వార్డ్ నాయకులు అమర వేదగిరి గుప్తా, చక్రి, నెరేళ్ల చంద్ర,డా.మనోహర్ బాబు,శేగు శ్రీను, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్న రాష్ట్ర నూతన ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా గారు గురువారం సాయంత్రం ఇంద్రకీలాద్రిపై వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్నారు. నూతన బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన తొలిసారిగా అమ్మవారిని దర్శించుకోవడం విశేషం. క్షేత్రానికి చేరుకున్న రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు దుర్గమ్మ దేవస్థాన ఈఓ వికె శీనా నాయక్ ఘన స్వాగతం పలికారు. శ్రీ పునేఠా అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆయనకు వేదాశీర్వచనం అందజేయగా,ఈవో శీనా నాయక్ శ్రీ అమ్మవారి ప్రసాదం, చిత్రపటాన్ని బహుకరించారు. దర్శనానంతరం ఆయన ఆలయ పరిసరాలను పరిశీలించి, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి ఈవోను అడిగి తెలుసుకున్నారు...

# కోవూరు మోడల్ ప్రైమరీ స్కూల్‌లో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆకస్మిక తనిఖీ

**- వేసవి సెలవుల అనంతరం పాఠశాల పునః ప్రారంభం అయ్యేలోపు ప్రైమరీ స్కూల్‌లోమౌలిక సదుపాయాల కల్పన.**

**- ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తక్షణ స్పందన పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం.**



తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి . కోవూరు పట్టణంలోని మోడల్ ప్రైమరీ స్కూల్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులను, పరిసరాలను ఎమ్మెల్యే క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల భవన స్లాబ్ దెబ్బతిన్న విషయాన్ని, సరైన వంట గది లేని ఇబ్బందులను ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. శిథిలావస్థకు చేరి ఉన్న స్లాబ్‌కు తక్షణమే మరమ్మత్తులు చేయిస్తామని ప్రకటించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండేందుకు వీలుగా ఆధునిక వసతులతో కూడిన కిచెన్ షెడ్ నిర్మిస్తామని తెలిపారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాల పునః ప్రారంభం అయ్యేలోపు పనులన్నీ పూర్తి చేసి మౌలిక సదుపాయాల సమస్య పరిష్కరిస్తానన్నారు. పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసి మౌలిక సదుపాయాల కల్పనపై ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తక్షణ స్పందన పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమాలో స్థానిక టిడిపి ముఖ్య నాయకులతో పాటు మోడల్ ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ కె భారతి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో చిన్నారి రెహాన్ ఖాన్ మృతి

**-నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ**



కోవూరు పట్టణంలోని మసీదు వీధికి చెందిన పఠాన్ జబీవుల్లా ఖాన్ కుమారుడు ఐదేళ్ల రెహాన్ ఖాన్ చికిత్స కోసం వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యేవేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోవూరులోని వారి నివాసంలో చిన్నారి రెహాన్ ఖాన్ భౌధిక కాయానికి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. జబీవుల్లా ఖాన్ కుమారుడు రెహాన్ ఖాన్ గత కొంతకాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మానవత్వంతో స్పందించి చిన్నారి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి అధికారులతో మాట్లాడి తక్షణమే 3 లక్షల రూపాయల ఎల్‌ఓసి మంజూరు చేయించి జబివుల్లా కుటుంబానికి అండగా నిలిచారు. అయితే చికిత్స నిమిత్తం ఆటోలో ఆసుపత్రికి వెళ్తుండగా ఊహించని విధంగా రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చిన్నారి రెహాన్ ఖాన్ మృతి చెందాడు. అదే ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన తండ్రి జబీవుల్లా ఖాన్ ప్రస్తుతం చెన్నైలోని ఆసుపత్రిలో అత్యవసర చికిత్స పొందుతున్నారు. చిన్నారి మరణవార్త విన్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారి రెహాన్ ను కాపాడుకోవాలని అన్ని ప్రయత్నాలు చేశాం కానీ ఇలాంటి ప్రమాదం జరగడం చాలా దురదృష్టకరమన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని జబీవుల్లా ఖాన్ త్వరగా కోలుకోవాలని ఆమె ఆకాంక్షించారు. బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడమే కాకుండా భవిష్యత్తులోనూ ఆ కుటుంబానికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోవూరు టిడిపి ముఖ్య నాయకులతో పాటు పలువురు మైనారిటీ నాయకులు కూడా పాల్గొన్నారు.

# పోరాడు

తెగిపోయిన చెప్పులనైనా
అవి కుట్టించే టైం లేకపోయినా
పడేసే సమయం దొరకకపోయినా
పది రోజులైనా సరే
ఇంట్లోనే ఉంచుకోవచ్చు
కానీ... మనిషికి ప్రాణం పోయాక
శవాన్ని 2 రోజులు కూడా
ఇంట్లో ఉండనివ్వరు
నీలో ప్రాణం ఉన్నంత వరకే
నీ శరీరానికి విలువ
లేదంటే నీ బ్రతుకే శూన్యం!
మనిషికి కష్టాలు
కన్నీళ్లు అనేవి సహజమే!
అందుకే.... నేస్తమా!
దెబ్బ తినాలి రాటు దేలాలి
కింద పడాలి ఎదిగి చూపించాలి
ప్రాణం ఉన్నంత వరకు
పోరాడుతూనే ఉండాలి
చివరికి విజయం కూడా
గెలుపు నీదే అంటుంది
కాలం కూడా తలదించుతుంది



**రచన : కె.మురళీమోహన్ రాజు**
**నెల్లూరు.**
**చరవాణి : 9866179385**

# విజిలెన్స్ ఎస్పీ కావలిలో పర్యటన

**- అక్రమ లేఅవుట్ల విచారణ పరిశీలన**



**కావలి విజ్ఞాన్ న్యూస్** గురువారం రోజున కావలి పట్టణ పరిసరాల్లో 2019 2024 మధ్య జరిగిన అక్రమ రియల్ ఎస్టేట్ వ్యాపారంపై జరుగుతున్న విజిలెన్స్ విచారణను ఎస్పి కొల్లి శ్రీనివాసరావు తనిఖీ చేశారు. కావలిపట్టణంలోని వివిధ లేఔట్లను స్వయంగా పరిశీలించారు. వాగులు వంకలు చెరువులు స్మశానాల కబ్జాను విముక్తి కలిగించేందుకు మన విచారణ దోహదపడుతుందంటూ జిల్లా అధికారులకు వివరించారు. పట్టణంలో లేఔట్లు పై విచారణ అధికారులు వచ్చారు అని తెలిసిన వెంటనే అక్రమదారులు,భూ బకాసురులు బెంబేలెత్తురు. ఏమి జరుగుతుందో అని వాకబు చేస్తూ ఉండిపోయారు. విచారణ అధికారులు రావడం మంచిదే అని ప్రజలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిఐ నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# సైదాపురం దేగపూడి రోడ్డు కోసం రోడ్డు పై బైఠాయించి నిరసనలు తుమ్మల తలుపూరు వాసులు పోరు

**సైదాపురం,విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్ ,ఏప్రిల్ 23** నెల్లూరు జిల్లా సైదాపురం మండలం తుమ్మల తలుపూరు రోడ్డు లోని హనుమాన్ జంక్షన్ వద్ద సైదాపురం దేగపూడి ప్రధాన రహదారి దుస్థితిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ప్రధానంగా మైనింగ్ ప్రాంతం కావడంతో భారీ వాహనాల రాకపోకల వల్ల రోడ్లన్నీ గుంతలమయమై, తీవ్రమైన దుమ్ము, ధూళితో వాహనదారులు, బాటసారులు నరకయాతన అనుభవిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని మండిపడుతూ, "కావాలి రోడ్డు – వేయాలి రోడ్డు" అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఇటీవల కలిచేడు గ్రామస్తులు సైతం ఇదే సమస్యపై నిరసన తెలపగా, తాజాగా తుమ్మల తలుపూరు ప్రజలు కూడా రోడ్డెక్కడం ఆ ప్రాంతంలో సమస్య తీవ్రతకు అద్దం పడుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే ఆగి పోయిన 47 కోట్లు తో డబుల్ రోడ్డు కోసం మంజూరైన సి ఎస్ ఆర్ నిధుల ను వెనక్కి వెళ్ళ కుండా రోడ్డు పనులను పూర్తి చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# తాళ్ళూరి వితరణతో ఉచిత సైకిళ్ళు పంపిణీ కార్యక్రమం



**దగదర్తి విజ్ఞాన్ న్యూస్** దగదర్తి మండల కేంద్రంలో గురువారం నాడు మాజీ డిసిఎంసి చైర్మన్ స్వర్గీయ తాళ్లూరి రమణయ్య నాయుడు స్వర్గీయ సుజాతమ్మల జ్ఞాపకార్థం ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా సైకిలను పంపిణీ చేశారు. దగదర్తి ఎంపీపీ తాళ్లూరి ప్రసాద్ నాయుడు మరియు ప్రముఖ రియల్ టర్ రవి నాయుడు సోదరుల చేతుల మీదుగా 214 విద్యార్థిని విద్యార్థులకు సైకిలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆచార్య మారుతి,మండల విద్యాశాఖాధికారులు మందా భాస్కర్ మరియు విజయరత్నం దగదర్తి మండల ఎంపీడీవో ఎస్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

